ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 14.07.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పశ్చిమాసియాలో పరి స్థితిని జాగ్రత్తగా గమనిస్తున్నామని ప్రభుత్వం ఈరోజు తెలియచేసింది.

2. కృత్రిమ మేధస్సుతో యువజనుల నైపుణ్యాలను గణనీయంగా పెంచవచ్చునని కార్మిక శాఖ మంత్రి డాక్టర్ మన్ సుఖ్ మాండవీయ చెప్పారు.

3. ఆదాయం పన్ను శాఖ 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఇంత వరకు 7 లక్షల 73 వేల కోట్ల రూపాయల ప్రత్యక్ష పన్నులు వసూలు చేసింది.

4. భారత్, ఇంగ్లండ్ క్రికెట్ జట్ల మధ్య మొదటి వన్ డే మ్యాచ్ ప్రస్తుతం ఎడ్జ్ బాస్టన్ లో జరుగుతోంది.

**REV MEA BRIEFING:**

పశ్చిమ ఆసియాలో చోటు చేసుకుంటున్న పరిణామాలను తాము నిశితంగా గమనిస్తున్నామని ప్రభుత్వం ఈరోజు తెలిపింది . హార్ముజ్ జలసంధి ద్వారా సురక్షితమైన, ఆటంకాలు లేని నౌకాయానం వాణిజ్య ప్రయాణాలు సాగాలని మన దేశం మరోసారి పిలుపునిచ్చింది. ఈ సాయంత్రం న్యూఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజల ఆర్థిక, ఇంధన భద్రతను నిర్ధారించడానికి ఇది అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఇరాన్ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్‌ను పిలిపించిన అనంతరం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల

చేసిందని ఆయన తెలిపారు. భారత్ తన తీవ్ర ఆందోళనలను ఇరాన్ కు తెలియజేసిందని అక్కడ జరిగిన పరిణామాలను తీవ్రంగా ఖండించిందని జైస్వాల్ చెప్పారు. ఈ ఘటనలో ఒక భారతీయుడు మరణించాడని పలువురు భారతీయ పౌరులు గాయపడ్డారని, వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని ఆయన వెల్లడించారు. ఈ దాడులను వీలైనంత త్వరగా నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ, ఈ విషయంపై ఇరాన్ వైఖరి పట్ల భారత్ తన తీవ్ర నిరసనను వ్యక్తం చేసిందని ప్రతినిధి తెలిపారు. అదే సమయంలో, ఉద్రిక్తతలు తగ్గాలని పశ్చిమ ఆసియాలో శాంతి, స్థిరత్వాన్ని నిర్ధారించడానికి ఇరుపక్షాలు చర్చల పట్టిక ముందుకు వచ్చి, సంభాషణ దౌత్య మార్గాన్ని ఎంచుకోవాలని ఆయన అన్నారు.

**BYTE ... RANDHIR-ON-WEST-ASIA**

పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ లో జరుగుతున్న నిరసనలపై ఒక ప్రశ్నకు ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందిస్తూ, PoJKలో జరుగుతున్న నిరసనలు దశాబ్దాలుగా పాకిస్తాన్ సాగిస్తున్న క్రమబద్ధమైన దోపిడీ, ప్రాథమిక హక్కుల నిరాకరణ దాని అక్రమ, బలవంతపు ఆక్రమణలో ఉన్న ప్రాంతాలలో జరుగుతున్న పరిపాలనాపరమైన అణచివేత ప్రత్యక్ష పరిణామమేనని అన్నారు. స్థానిక ప్రజల సహేతుకమైన ఫిర్యాదులను పరిష్కరించడానికి బదులుగా, పాకిస్తాన్ ప్రభుత్వం అత్యంత క్రూరమైన పోలీసు బలప్రయోగం చేసిందని , నిరాయుధ పౌరులపై ప్రాణాంతక శక్తిని ఉపయోగించిందని, దీనివల్ల విషాదకరమైన మరణాలు సంభవించాయని ఆయన చెప్పారు. ఈ అరాచకాలు దురాగతాలకు పాకిస్తాన్‌ను పూర్తిగా బాధ్యులను చేయాలని న్యూఢిల్లీ అంతర్జాతీయ సమాజం నుండి ఆశిస్తోందని ఆయన అన్నారు.

BYTE ... RANDHIR-ON-POK

NSD

**MANDAVIYA BRICS FORUM:**

కృత్రిమ మేధస్సు ( ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) యువత నైపుణ్యాలను సమర్థవంతంగా పెంపొందించగలదని కేంద్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ నొక్కిచెప్పారు. హైదరాబాద్‌లో జరిగిన బ్రిక్స్ (BRICS) ట్రేడ్ యూనియన్ ఫోరమ్ సదస్సుకు

ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన అనేక సామాజిక భద్రతా కార్యక్రమాలను గుర్తుచేశారు స్కిల్ ఇండియా మిషన్ కింద నిర్వహిస్తున్న వివిధ పథకాల గురించి చర్చించారు. దేశవ్యాప్తంగా వస్తున్న ప్రధాన మార్పులకు కృత్రిమ మేధస్సు, రోబోటిక్స్ సాంకేతికతలే చోదక శక్తులుగా ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. సరికొత్త సాంకేతికతను ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉపయోగించాలని ఆయన సలహా ఇచ్చారు. ఉద్యోగాలు కోల్పోతామనే భయాన్ని వీడి, మారుతున్న కాలానికి అనుగుణంగా కార్మికులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని కోరారు. దేశ , రాష్ట్రాల అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో అమూల్యమైనదని కొనియాడుతూ, పరిశ్రమలు కార్మిక సంఘాల మధ్య బలమైన సమన్వయం ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. భాగస్వామ్య వృద్ధిని పెంపొందించడానికి బ్రిక్స్ దేశాల మధ్య పరస్పర సహకారం ఎంతో అవసరమని నొక్కిచెప్పారు. సాంకేతిక పురోగతికి అనుగుణంగా, స్కిల్ ఇండియా మిషన్ ద్వారా సరికొత్త కోర్సులను ప్రవేశపెడతామని మంత్రి హామీ ఇచ్చారు.

NSD

**MANDAVIYA ESI OPD BLOCK:**

కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ, హైదరాబాద్‌లోని సనత్‌నగర్ ఈఎస్ఐసీ ఆసుపత్రిలో 211 కోట్ల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక అవుట్‌పేషెంట్ డిపార్ట్‌మెంట్ బ్లాక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా, దేశవ్యాప్తంగా 650 కోట్లకు పైగా పెట్టుబడితో చేపట్టిన మరో ఆరు ఈఎస్ఐ ప్రాజెక్టులను కూడా కేంద్ర మంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమాల ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న 53 లక్షల మంది లబ్ధిదారులకు ఐసీయూ, ఎన్ఐసీయూ సేవలతో సహా ఉచిత, అత్యాధునిక వైద్య సేవలు అందనున్నాయి. ప్రారంభోత్సవం అనంతరం, ఈ భవన నిర్మాణంలో పాలుపంచుకున్న నిర్మాణ కార్మికులను మంత్రులు సత్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ మాట్లాడుతూ, దేశ ప్రగతికి కార్మిక శక్తి, యువ శక్తి అనేవి రెండు అత్యంత కీలకమైన స్తంభాలని నొక్కి చెప్పారు. సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, మౌలిక సదుపాయాల కల్పనలో కార్మికుల శారీరక శ్రమకు ప్రత్యామ్నాయం లేదని, అందుకే వారికి

సామాజిక భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈఎస్ఐసీ లబ్ధిదారుల సంఖ్య 7.5 కోట్ల నుండి రెట్టింపై 15 కోట్లకు చేరిందని, దీనివల్ల దేశంలో సామాజిక భద్రత పరిధి 19 శాతం నుండి 64 శాతానికి విస్తరించిందని మంత్రి స్పష్టం చేశారు.

NSD

**INCOME TAX – COLLECTION**:

ఆదాయపు పన్ను శాఖ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2026-27 లో ఇప్పటివరకు ఏడు లక్షల 73 వేల కోట్ల రూపాయలకు పైగా ప్రత్యక్ష పన్నును వసూలు చేసింది. గత ఆర్థిక సంవత్సరం 2025-2026 లో ఇదే కాలంతో పోలిస్తే ఇది 16.11 శాతం అధిక వృద్ధిని నమోదు చేసింది. ఈ వసూళ్లలో మూడు లక్షల 35 వేల కోట్ల రూపాయలకు పైగా కార్పొరేట్ పన్ను, నాలుగు లక్షల 11 వేల కోట్ల రూపాయల నాన్-కార్పొరేట్ పన్ను కలిసి ఉన్నాయి. అలాగే ఆదాయపు పన్ను శాఖ ఒక లక్షా 22 వేల కోట్ల రూపాయలకు పైగా రీఫండ్లను కూడా జారీ చేసింది. దీనితో నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు 16 శాతానికి పైగా గణనీయమైన వృద్ధిని నమోదు చేస్తూ, ఆరు లక్షల 51 వేల కోట్ల రూపాయల కంటే ఎక్కువ మొత్తానికి చేరుకున్నాయి.

NSD

**EVE RAILWAY REFORMS**:

రైల్వే రవాణాలో సంప్రదాయంగా ఉపయోగించే మూసివేసిన వ్యాగన్లకు ( బాక్స్ వ్యాగన్లు) బదులుగా, ప్రత్యేకంగా రూపొందించిన కంటైనర్లలో ఎరువులను రవాణా చేయడానికి అనుమతించే ఒక ప్రధాన విధాన సంస్కరణను రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. భారతీయ రైల్వేలను ఆధునీకరించే లక్ష్యంతో చేపట్టిన ఈ సంస్కరణల గురించి ఈరోజు న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ, ఎరువుల రవాణాలో రైల్వేల వాటా 85 శాతంగా ఉందని మంత్రి తెలిపారు. కంటైనర్ల నిర్వహణ సులభతరమని ఇది కాలుష్య రహిత నిల్వకు వీలు కల్పిస్తుందని ఆయన చెప్పారు. రైల్వేలో నిరంతరం సంస్కరణలు తీసుకురావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తున్నారని మంత్రి తెలిపారు. ఫ్లై యాష్ (బొగ్గు బూడిద) రవాణాలో కూడా మరొక ప్రధాన సంస్కరణను ప్రకటించిన మంత్రి, దీనిని

బహిరంగ రైల్వే వ్యాగన్ల నుండి ప్రత్యేకంగా రూపొందించిన కంటైనర్లలోకి మారుస్తున్నట్లు వెల్లడించారు.

ASHWINI-VAISHNAV-FLY-ASH

NSD

**PRALHAD JOSHI-REVIEW MEETING**:

భారతదేశ ఆహారధాన్యాల నిల్వ వ్యవస్థను బలోపేతం చేయడంపై కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఈరోజు న్యూఢిల్లీలో ఒక సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ప్రతిపాదిత నిల్వ విధానం ( స్టోరేజ్ పాలసీ) ప్రైవేట్ వ్యవస్థాపకుల గ్యారెంటీ పథకాన్ని సమీక్షించినట్లు జోషి ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు.

NSD

**CRICKET- IND-ENG:**

క్రికెట్‌లో, బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్‌తో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లోని తొలి పోరులో తాజా సమాచారం అందే సరికి ఇంగ్లాండ్ 47 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 259 పరుగులు చేసింది. అంతకుముందు టాస్ గెలిచిన ఇంగ్లాండ్ కెప్టెన్ మొదట బ్యాటింగ్ ఎంచుకున్నారు. టీ20లు టెస్ట్ మ్యాచ్‌ల నుండి రిటైర్ అయిన తర్వాత ఇప్పుడు పూర్తిగా వన్డే ఫార్మాట్‌పైనే దృష్టి సారించిన వెటరన్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల పునరాగమనంతో శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని భారత జట్టుకు (మెన్ ఇన్ బ్లూ) గొప్ప బలం చేకూరనుంది.

NSD

New Delhi has said that it is closely following the developments in West Asia. It has again called for safe and unimpeded navigation and the flow of commerce through the Strait of Hormuz. Briefing media in New Delhi this evening, spokesperson of the Ministry of External Affairs Randhir Jaiswal said, this is key for ensuring the economic and energy security of people across the world. He said, the Ministry has issued a statement after

summoning the Deputy Chief of Mission of Iran. Mr Jaiswal said, New Delhi conveyed Tehran its deepest concerns and that it strongly condemned what has happened. He said, a precious Indian life has been lost and several Indian nationals have been injured. A couple of them are seriously injured. The Spokesperson said, India conveyed its strongest protest to the Iranian side on this matter, stating that these attacks must stop at the earliest. At the same time, there should be de-escalation, and the two sides should come to the negotiating table and take the path of dialogue and diplomacy so that peace and stability can be ensured in West Asia. **(BYTE: RANDHIR JAISWAL) Responding to a question on protests in PoJK, Mr Jaiswal said the ongoing protests in PoJK are a direct consequence of Pakistan's decades-long systemic exploitation, denial of fundamental rights, and administrative oppression in areas under its illegal and forcible occupation. He pointed out that rather than addressing the legitimate grievances of the local populace, the Pakistani state has responded with extreme police brutality, and deploying lethal force against unarmed civilians that has resulted in tragic fatalities. He said New Delhi expects the international community to hold Pakistan fully accountable for these abuses and misdeeds. (BYTE: RANDHIR JAISWAL)**

**MANDAVIYA BRICS FORUM:** Union Minister for Labour and Employment, Dr. Mansukh Mandaviya, highlighted that artificial intelligence can effectively enhance the skills of youth. Speaking as the chief guest at the BRICS Trade Union Forum Summit in Hyderabad, he emphasized the government's numerous social security initiatives and discussed various programs conducted under the Skill India Mission. The Minister noted that artificial intelligence and robotics technology are driving major transformations across the nation. He advised everyone to use the latest technology responsibly and urged workers to overcome the fear of job losses by upgrading their skills accordingly. Additionally, he called for strong collaboration between industries and trade unions, acknowledging the invaluable role of workers in national and state development. He also stressed the importance of mutual cooperation among BRICS nations to foster shared growth. To keep pace with technological advancements, the Minister promised that new courses would be introduced through the Skill India Mission.

**MANDAVIYA ESI OPD BLOCK:** Union Minister for Labour and Employment Mansukh Mandaviya, alongside State Minister G. Vivek

Venkataswamy, inaugurated a state-of-the-art outpatient department block constructed at a cost of ₹211 crore at the Sanathnagar ESIC Hospital in Hyderabad. On this occasion, the Union Minister also virtually launched six other ESI projects across the nation, representing a total investment of over ₹650 crore. These initiatives are set to provide advanced, free medical services, including ICU and NICU care, to 53 lakh beneficiaries nationwide. Following the inauguration, the ministers honored the construction workers who built the facility. Speaking on the occasion, Union Minister Mansukh Mandaviya emphasized that labor and youth power are the two most critical pillars of national progress. He noted that despite rapid technological advancements, the physical efforts of workers remain irreplaceable in infrastructure development, making social security a top priority for the government. The number of ESIC beneficiaries has doubled from 7.5 crore to 15 crore, expanding the country's social security coverage from 19 percent to 64 percent.

**INCOME TAX – COLLECTION:** The Income Tax Department has collected over seven lakh 73 thousand crore rupees as direct tax for the financial year 2026-27 so far. It is 16.11 percent higher growth as compared to financial year 2025-2026 during the same period. The collection includes corporate tax of over three lakh 35 thousand crore rupees and Non Corporate Tax of four lakh 11 thousand crore rupees. The department has also issued refunds of over one lakh 22 thousand crore rupees. The net direct tax collection has recorded a significant growth of over 16 per cent amounting to more than six lakh 51 thousand crore rupees.

**EVE RAILWAY REFORMS:** Railways Minister Ashwini Vaishnaw has announced a major policy reform that allows fertilizers to be transported in specially designed containers instead of traditional covered box wagons. Briefing media in New Delhi today on the reforms aimed at modernizing Indian Railways, Mr Vaishnaw said, Railways account for 85 per cent share in transportation of fertilisers. He said, container handling is easier and enables non-polluting storage. **Byte - Ashwini Vaishnaw** The Minister

said, Prime Minister Narendra Modi has continuously encouraged to bring reforms in the Railways. Mr Vaishnaw announced a major reform in fly ash transportation, shifting movement from open railway wagons to specially designed containers.

**PRALHAD JOSHI-REVIEW MEETING**

Union Minister for Consumer Affairs, Food and Public Distribution Pralhad Joshi today chaired a review meeting to strengthen the country's foodgrain storage ecosystem in New Delhi. In a social media post, Mr. Joshi said the meeting reviewed the proposed Storage Policy and the Private Entrepreneurs Guarantee (PEG) Scheme. He said the discussions focused on addressing emerging challenges in foodgrain management, including regional storage imbalances, surplus stock management, optimisation of storage capacity, and the need to revise storage norms in line with current procurement trends.

**CRICKET- IND-ENG:** In Cricket, England were __________for _____________in over against India in the first of the three-match ODI series at Edgbaston, Birminghamat, when report last came in. Earlier, England skipper won the toss and opted to bat first. The Men in Blue, led by Shubman Gill, will receive a significant boost with the return of veterans Rohit Sharma and Virat Kohli, both of whom are now exclusively focused on the ODI format after retiring from T20Is and Tests.